Namasthe Telangana 01-02/02/17.

# కొత్త పాలసీలతో రాష్ట్రాలకు ప్రయోజనం

**-అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్‌తో పెట్టుబడులకు అవకాశం**

**-మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి**



సిటీబ్యూరో:కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ప్రస్తావించిన మెట్రోరైల్ పాలసీ వల్ల రాష్ట్రాలకు ప్రయోజనకరమని హైదరాబాద్ మెట్రోరైలు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్. రెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారమిక్కడ అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్‌ను బలోపేతం చేసే క్రమంలో ఈ నిర్ణయం తీసుకోవడాన్ని ఆయన స్వాగతించారు. ఈ నిర్ణయం వల్ల అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడ్తాయన్నారు. మెట్రోరైలు ప్రాజెక్టు వంటి నిర్మాణాల్లో వేగం పుంజుకుంటుందని, త్వరిత గతిన పూర్తవుతాయని చెప్పారు. న్యాయపరమైన చిక్కులు తొలిగి నిర్ణీత సమయంలోనే ప్రాజెక్టులు ప్రారంభిస్తారని చెప్పారు. పీపీపీ విధానంలో అనేక ప్రాజెక్టులు రాష్ట్రాలకు వస్తాయని అభిప్రాయపడ్డారు. అడ్డంకులు తొలిగిపోతాయని, ఇతర శాఖల నుంచి అనుమతులు త్వరిత గతిన వస్తాయన్నారు.. కేంద్ర ప్రభుత్వం వద్ద తాము చేసిన కృషికి ఫలితం లభించిందన్నారు. ఈ పాలసీతో రాష్ట్రాల్లో పెట్టుబడులు విపరీతంగా పెరుగుతాయని అన్నారు.